నమస్తే తెలంగాణ
ఖైరతాబాద్ | జూబ్లీహిల్స్ | రాజేంద్రనగర్
శుక్రవారం 2 మే 2025
FRIDAY, MAY 02, 2025

జిల్లా టాపర్‌కు అభినందనలు

రంగారెడ్డి జిల్లాలోనే టాపర్‌గా నిలిచిన పాపిశెట్టి కార్తీక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, మే 1: చదువుకు పేదరికం అడ్డురాదని తమకు అవకాశాలు కల్పిస్తే నిరూపించి చూపుతామని పలువురు పేద విద్యార్థులు నిరూపించడం అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాల్లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పాపిశెట్టి కార్తీక్‌కు 584 మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లాలోని టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిశారు. జిల్లాలోనే టాపర్‌గా నిలిచిన పాపిశెట్టి కార్తీక్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు నవారు మాణిక్యంరెడ్డి తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణనపై స్పష్టత ఇవ్వాలి

హిమాయత్ నగర్ ,మే1: కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణనపై స్పష్టత ఇవ్వాలని బీఆర్‌ఎస్ పార్టీ హిమాయత్‌నగర్ డివిజన్ కార్య నిర్వాహక అధ్యక్షుడు డి. రాజేందర్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బ్రిటీష్ వలస వాదులు దేశాన్ని పాలించే క్రమంలో పలు అవసరాల కోసం 1881 నుంచి 1930 వరకు క్రమం తప్పకుండా జన, కులగణన చేపట్టి సామాజిక, ఆర్థిక స్థితిగతులు, వృత్తులు వంటి వివరాలను నమోదు చేసేవారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950 లో జనాభా లెక్కలు చేశారే తప్ప కులగణన చేయలేదని తెలిపారు. తెలంగాణను ప్రామాణికంగా తీసుకుని కేంద్రం కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణలో సమగ్రంగా కులగణన జరుగలేదని, చేసిన సర్వేలో ఎన్నో లోపాలు ఉన్నాయని ఆరోపించారు. కేంద్రం చేపట్టబోయే జన, కుల గణనను క్షేత్రస్థాయిలో చేసి కులాల వారీగా జనాభా లెక్కలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కార్మికుల హక్కుల కోసం.. నిరంతరం పోరాటం

బంజారాహిల్స్,మే 1: సినీ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడేందుకు ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తున్నామని, విభేదాలను పక్కన పెట్టి కార్మికులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమని తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఇందిరా నగర్‌లోని తెలంగాణ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో భాగంగా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి మూర్తి, వజినేపల్లి ఠాగోర్, ఫైటర్ యూనియన్ రాము, విజయ్ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. మేడే వేడుకల్లో భాగంగా జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్, జింఖానా క్లబ్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రితో పాటు పలు చౌరస్తాలలో కార్మికులు మేడే ఉత్సవాలను నిర్వహించారు.

కలిసికట్టుగా పోరాడాలి

మైలార్‌దేవ్‌పల్లి: కార్మికుల హక్కుల కోసం అందరూ కలిసికట్టుగా పోరాడుతూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అన్నారు. మే డేను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున్న సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ తమ విధులు బహిష్కరించి అధిక సంఖ్యలో పాల్గొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కురుమయ్య, భాస్కర్, బచ్చలకూర స్వామి, వెంకటయ్య, ఎస్.మోహన్, ఎం.జంగయ్య, రాజు, మొగులయ్య, బాలకృష్ణ, మోహన్, ముజీబ్, విక్కీసింగ్, శ్రీనివాస్, బలరాం, శంకర్, హనుమంతు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పానుగంటి ఆనంద్

శంషాబాద్ రూరల్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌టీయూ(భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్) కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు పానుగంటి ఆనంద్ తెలిపారు. మేడేను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీలోని సాతంరాయి పారిశ్రామిక వాడలో జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలు నిర్వహించారు.

సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని నర్కూడ గ్రామంలో మేడే వేడుకలు నిర్వహించారు.

సీపీఐ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ ,చౌరస్తా వద్ద మేడు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పానుగంటి పర్వతాలు, మండల కార్యదర్శి నర్రగిరి, ప్రభుముదిరాజ్‌లతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నారాయణగూడలోని షాలీమార్ ఫంక్షన్‌హాల్లో జరిగిన సభలో మాట్లాడుతున్న యూసుఫ్

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లో తెలంగాణ ఫెడరేషన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

కాటేదాన్ డంపింగ్ యార్డు వద్ద మే డే సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

మే డే సందర్భంగా బండ్లగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

దుర్గానగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో మే డే ను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులు మున్సిపల్ సిబ్బంది తో కలిసి స్థానిక నాయకులు మే డే కార్యక్రమాల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,శేఖర్ ముదిరాజ్, మన్నె మోహన్, పవన్ సాయి, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న కార్మికులు

ఘనంగా మే డే వేడుకలు..

జూబ్లీహిల్స్: ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని యూసుఫ్ గూడ, రహమత్ నగర్ డివిజన్‌ల్లో మే డేను ఘనంగా నిర్వహించారు. కార్మిక నగర్‌లో ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఎగురవేసి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుల శ్రమను గుర్తించాలి

వెంగళరావునగర్ : కష్ట జీవులైన కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని వినియోగదారుల ఫోరం జాతీయ కార్యదర్శి పి.వి. రవిశేఖర్‌రెడ్డి అన్నారు. మే డే ఉత్సవాల సందర్భంగా కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో కార్మిక నాయకుడు సాయి శేషగిరితో కిలిసి సీఐటీయూ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు శ్రీనివాస్, బాలు, సోమేష్, నాగరాజు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

హిమాయత్‌నగర్: దేశ సంపదలైన సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కొల్లగొట్టి కార్మిక వర్గంపై మోడీ సర్కార్ వేగవంతంగా దాడి చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆరోపించారు. మేడే సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యా లయం ఎదుట జెండా ఆవిష్కరించి, హిమాయత్ నగర్ నుంచి నారాయణగూడ శాలీమార్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు రత్నాకర్‌రావు, పి. ప్రేం పావని, కరుణకుమారి, ప్రవీణ్, కమతం యాదగిరి, బి.కిషన్, పి.వెంకటయ్య, ఎం. లక్ష్మి, భిక్షపతియాదవ్,రమేష్, రాజమౌళి, కొంరెల్లి బాబు, జంగయ్య, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

ఎర్రగడ్డ: బోరబండ డివిజన్‌లో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు చోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు సాయి శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని సీపీఎం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దాదిమల్ల కృష్ణ, గంగులప్ప, సాబేర్, సికిందర్, దశరథ్‌చారి, సోమ్లు నాయక్, కురుమయ్య, రాముడు, నగేష్, సునీల్ రాథోడ్, వెంకట్, బల్దియా కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు సాయి శేషగిరిరావు తో కలిసి నినాదాలు చేస్తున్న డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి

సాతంరాయి పారిశ్రామికవాడలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పానుగంటి ఆనంద్, తదితరులు

శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న మల్లేష్, తదితరులు

మే డే సందర్భంగా జూబ్లీహిల్స్ పరిధిలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి తదితరులు

శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు నర్రగిరి, తదితరులు

మగువల కోసం.. మరో వస్త్ర ప్రదర్శన

బంజారా హిల్స్‌లోని రోడ్డు నంబర్ 1లో గల లేబుల్స్ పాప్-ఆప్ స్పేస్ లో కొలువుదీరిన డీ సన్స్ పటోలా ఆరట్స్ వస్త్ర ప్రదర్శన నగర సామాజిక వేత్త అనన్య ఎసిమ్లె ప్రారంభించారు. 'విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరూ సందర్శించి, చేనేతకారులను ప్రోత్సహించాలని సామాజిక వేత్త అనన్య ఎసిమ్లె కోరారు. డీ సన్స్ పటోలా ఆరట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ 4వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో 10 వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని , సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుండి ప్రదర్శిస్తున్నామని నిర్వాహకులు మీడియాకు తెలిపారు.

తిరుమల హిల్స్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

తిరుమల హిల్స్ కాలనీలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

మణికొండ, మే 1 : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న 'గుడ్ మార్నింగ్ మణికొండ' పేరిట నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురువారం పుప్పాలగూడ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.

- రోడ్డు నంబర్ 14 పందెం వాగు వరకూ విస్తరించి ఉండగా బఫర్ జోన్ రహదారి స్థలాన్ని రాజకీయ పరపతితో రిజిస్టర్ చేయించుకొని అడ్డుగా గోడ కట్టడంతో వర్షాకాలంలో వచ్చే వరదతో అపార్ట్మెంట్లు ముంపునకు గురవుతున్నావని వాపోయారు.
- రహదారికి అడ్డుగా కట్టిన స్థలంలో నాలుగు ఇంచుల నీటి సరఫరా పైప్‌లైన్ ఉందన్న విషయం కూడా వెల్లడించారు.
- రోడ్డు నంబర్ 14 చివరలో విద్యుత్ సరఫరా సరిగా లేదని వివరించారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, బాబు, బండమీది మల్లేష్, రాజేంద్ర ప్రసాద్, భాను చందర్, సుమనశిని, యాలాల కిరణ్ డిమాండ్ చేశారు.

విజయవంతంగా ఎర్లీ బర్డ్ స్కీం

కే రవికుమార్ కమిషనర్

బండ్లగూడ, మే 1: రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో ఎర్లీ బర్డ్ పన్ను పథకం విజయవంతమైంది. ఈ పథకం ద్వారా జీహెచ్ఎంసీ అధికారులు ఒక్క నెలలోనే రూ. 22.40 కోట్ల ఆస్తి పన్నును వసూలు చేశారు. ఏప్రిల్ నెలలో ఎర్లీ బర్డ్ కింద రూ.24 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని భారీ లక్ష్యం పెట్టుకున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ కే రవికుమార్ తెలిపారు. తమ సిబ్బంది ప్రత్యేక కృషి, పౌరుల సహాయ సహకారాల వల్ల లక్ష్యంలో 94% సాధించగలిగామన్నారు. ఈ రాయితీ సౌకర్యాన్ని 24 వేల మంది ఉపయోగించుకొని కోటి పది లక్షల రూపాయల వరకు లబ్ధి పొందారని వివరించారు. మే 1నుంచి జూన్ నెలాఖరూ వరకు జరిమానా లేకుండా ఆస్తి పన్ను వసూలు ఉంటుందని తెలిపారు. కానీ ఈలోపు ఆసిపన్ను చెల్లించని వారు జూలై నుంచి బకాయి మొత్తం మీద రెండు శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం

మైలార్‌దేవ్‌పల్లి, మే 1: మైలార్‌దేవ్‌పల్లిలో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపును గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ట్రస్ట్ ప్రతినిధులు ఏర్వ సత్యనారాయణ, అడ్వకేట్ భూపాల్, జయప్రదాదేవి, కాశీగారి యాదగిరి, డాక్టర్ చేతన్‌లు హాజరై కోర్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం వేసవి సెలవుల్లో ఉపయుక్తమైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. విద్య, క్రీడలు, నైపుణ్య అభివృద్ధికి సంబంధించి అనేక కోర్సులు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, దొంత రాజు, కొంపల్లి జగదీష్, లక్ష్మి, చంద్రకళ, సామల యాదయ్య, క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, గొంత్యాల శ్రీనివాస్‌గాయత్రి, తిరుపతమ్మ, హేమలత, శ్రావణి, రాజ్యలక్ష్మి, స్వప్న, ఐశ్వర్య, భార్గవి, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే..

-ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్,మే 1: పేదలకు కడుపునిండా అన్నం పెట్టడంతో పాటు రైతులకు ప్రోత్సాహం కల్పించేందుకు రేషన్‌షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో గురువారం సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రేషన్ షాపుల ద్వారా పేదలందరికీ సన్నం బియ్యం పంపిణీ చేయడం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు రూ.2వేల నుంచి రూ.3వేలు ఆదా అవుతుందన్నారు. గతంలో రేషన్ దుకాణాల్లో తీసుకున్న దొడ్డు బియ్యాన్ని రూ.10కి అమ్ముకుని రూ.50కి మార్కెట్లో సన్నబియ్యాన్ని కొనేవారని, ఇప్పుడు రేషన్‌షాపుల్లోనే సన్నబియ్యం ఇస్తుండడంతో పేదల కష్టాలు తీరినట్లేనన్నారు. సన్న బియ్యం పండించే రైతులకు ప్రోత్సాహం కల్పించేందుకు బోనస్ ఇవ్వడంతో పాటు నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తుందన్నారు.

ఫిలింనగర్‌లో రేషన్ షాపులో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మామిడి నర్సింగరావు, పద్మ, కాటూరి రమేష్, ఆకుల రాజు, సంపంగి కిరణ్, ధనమ్మ, హనుమమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీల పోరాటల ఫలితమే.. దేశ వ్యాప్త కులగణన

హైదర్ గూడలోని పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ నేతలు

హిమాయత్ నగర్,మే1: దేశ వ్యాప్తంగా కుల, జనగణన చేయాలని డిమాండ్ చేస్తూ పలు రూపాలో చేసిన పోరాటాల ఫలితంగా కేంద్రం స్పందించి కుల, జనగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ సంఘాల నేతలు తెలిపారు. జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ నేతృత్వంలో గురువారం హైదర్‌గూడలోని జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల, జనగణన చేపట్టే ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా పూర్తి చేయాలని బీసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ జేఏసీ చైర్మన్ బత్తుల సిద్దేశ్వర్ పటేల్, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

స్వీట్లు పంచుకున్న బీసీ ఉద్యోగులు

వ్యవసాయ యూనివర్సిటీ : ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు.దేశవ్యాప్త కుల గణన , బీసీలకు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్డ్ సవరణ చేసి ,బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 50 శాతానికి రిజర్వేషన్ పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సతీష్ ,డాక్టర్ చైతన్య, అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దశరథ, ఎం రమేష్ , రజనీకాంత్ ,గణేష్, నవీన్ ,యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంపై ఒత్తిడితోనే..

ఖైరతాబాద్ : బీసీల పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్త కులగణన నిర్ణయం తీసుకుందని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ రాష్ట్రాలో కులగణన చేపట్టడంతో కేంద్రంపై ఒత్తిడి పెరిగి దేశ వ్యాప్త కులగణన చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రాధారాణి, కార్యదర్శి మంజులత, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి శీలం తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో 50 శాతం లిమిట్‌ను తొలగించాలి

ఖైరతాబాద్, మే 1 : బీసీ రిజర్వేషన్లలో 50 శాతం లిమిట్‌ను తొలగించాలని రచయిత ప్రొఫెసర్ కంచె ఐలయ్య కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మీడిమా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్త కులగణన చేస్తామని ప్రకటించాన్ని స్వాగతిస్తున్నామని, అయితే బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఫలాలు దక్కాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ఆదారంగా ఫలాలు దక్కుతున్నాయని, కాని బీసీలకు లిమిట్ పెట్టడం వల్ల పూర్తి స్థాయిలో న్యాయం జరుగడం లేదన్నారు.ఈ సమావేశంలో గద్దర్ గళం వ్యవస్థాపకులు కొల్లూరి సత్తెన్న, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకుంటున్న వ్యవసాయ ఉద్యోగులు

అనుమతిలేని ఆరు అంతస్తుల భవనం కూల్చివేత

శంషాబాద్ రూరల్, మే 1 : ఎలాంటి అనుమతిలేకుండా శంషాబాద్ పట్టణంలో జాతీయ రహదారి పక్కన నిర్మాణం చేసిన ఆరు అంతస్తుల భవనాన్ని గురువారం శంషాబాద్ మున్సిపల్ అధికారులు పోలీస్ బందోబస్తుతో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ శంషాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి పక్కన కూరగాయల మార్కెట్ సమీపంలో నగరానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమతిలేకుండా ఆరు అంతస్తుల భారీ భవనం నిర్మాణం చేశారు. భవన నిర్మాణానికి అనుమతిలేకపోవడంతో మున్సిపల్ అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా సదరు నిర్మాణ దారుడి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యంత్రాల సహాయంతో కూల్చివేయిస్తామన్నారు.

అభినందనలు

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాలోనే మూడోస్థానంలో ర్యాంకు సాధించిన విద్యార్థిని పూజను గురువారం జిల్లా విద్యాధికారి శుశిందర్‌రావు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, దీప, విజయ్‌కుమార్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.– శంషాబాద్ రూరల్

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ధాత్రి కాలనీకి చెందిన కార్మిక సంగం నాయకుడు కొండ ఆనంద్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రమశక్తి అవార్డును అందజేశారు.

రవీంద్ర భారతిలో సీఎం రేవంత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డును అందుకుంటున్న వాటర్‌వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ గుండ్ర పల్లి లక్ష్మీనారాయణ

నిమ్స్ దవాఖానలో..

ఖైరతాబాద్, మే 1 : నిమ్స్ దవాఖానలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సీఐటీయూ అనుబంధ నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప పాల్గొని ప్రసంగించారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు వైద్య సేవల కోసం త్వరలోనే జరిగే ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో చర్చిస్తామన్నారు.

PUBLIC NOTICE

I, Smt. SARA KHAZWANI and MAHMOOD SAMEER KHAZWANI, R/o. Flat No. 104, Srinidhi Apartment, Masab Tank, Hyderabad.

I submit already I have given a Notice to GPA holder Sri AMARNATHA REDDY, S/o. Late Sri G.Siddha Reddy, R/o. 3-5-1119/11, Kachiguda, Hyderabad, GPA No. 242/2016, Dated 5/5/2016 through Advocate for Cancelation of GPA.

Sd/- MOHD. ABDUL GAFFER, Advocate
H.No. 8-3-939,
Yellareddyguda, Ameerpet,
Hyderabad,Telangana,
Mobile No. 9704131830.